ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
శుక్రవారం | 18 సెప్టెంబరు, 2026 | పేజీలు : 08

## సంక్షేమంలో 'తెలంగాణ' దేశానికే ఆదర్శం



వివరాలు మెయిన్‌లో...

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

* జెండా ఆవిష్కరించిన ప్రభుత్వవిప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
* పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ప్రభుత్వ విప్
* హాజరైన జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్, ఎస్పి మహేశ్ బి గితే



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల:** ప్రజాపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లాకేంద్రంలోని పోలీస్ కార్యాలయం ఆవరణలో పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా జాతీయ జెండాను ప్రభుత్వ విప్ ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్, ఎస్పి మహేష్ బి గితే పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17, 1948లో తెలంగాణ నాటి హైదరాబాద్ సంస్థానం బారతదేశంలో ఐక్యమై 78 సంవత్సరాలు పూర్తి చేసుకొని 79వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విచ్చేసిన అందరికీ స్వాగతం. 1948 సెప్టెంబర్ 17న సువిశాల భారతదేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు స్వతంత్ర్య భారతావనిలో 60 ఏండ్ల స్వీయ అస్తిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో ముందంజలో ఉందని చెప్పడానికి చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17వ తేదీని ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నది. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కింద జిల్లాలో చేపట్టిన ప్రభుత్వ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు చేర్చడం, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన పనుల ప్రణాళికలు రూపొందించడంలో ప్రజలను భాగస్వాములు చేయడం, రాష్ట్ర ప్ర భుత్వం అమలు చేయనున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించడమే లక్ష్యంగా జిల్లాలో మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతంగా అమలు చేయడం జరిగింది.

### శరవేగంగా రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. వేములవాడ టెంపల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీకి ఇప్పటిదాకా 390 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయి. మూలవాగుపై ఉన్న బ్రిడ్జి నుంచి రాజన్న ఆలయం వరకు 47 కోట్ల 86 లక్షల రూపాయలతో రోడ్డు విస్తరణ పనులు తుది దశకు చేరుకున్నారు. రాజన్న ఆ లయ విస్తరణ, అభివృద్ధి, నిత్యాన్నదాన సత్రం ని ర్మాణ పనులు 111 కోట్ల 25 లక్షలతో చేపట్టగా వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయి. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం 99 కో ట్ల 40 లక్షల రూపాయలను అదనంగా మంజూరు చేసింది. 12 కోట్ల రూపాయలతో చేపట్టిన గుడి చెరువు బండ్ పార్కును ఇటీవలే ప్రారంభించుకోవడం జ రిగింది. 40 అడుగుల ఆది శివుని విగ్రహం ఆధ్యాత్మిక వైభవాన్ని చాటుతుంది. బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులు తుది దశకు చేరుకున్నాయి. గుడి చెరువు లో బోటింగ్ కోసం 1 కోటి 40 లక్షల రూపాయలు మంజూరు కాగా టెండర్ ప్ర క్రియ తుది దశకు చేరుకుంది. నాంపల్లి గుట్టపై ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సహ కారంతో ఎయిర్ క్రాఫ్ట్ ఏర్పాటు చేసే పనులు జరుగుతున్నాయి. రాజన్న ఆలయ గోశాల నిర్మాణానికి వేములవాడ రూరల్ మండలం మర్రిపెల్లిలో 40 ఎకరాల భూమి కేటాయించడం జరిగింది. భీమేశ్వర స్వామి ఆలయం 6 కోట్ల రూపాయలతో భక్తుల సౌకర్యార్థం అభివృద్ధి పనులు చేయించడం జరిగింది.ఈ కార్యక్రమ ంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్లు జిందం కళ, పుల్కం రాజు, అదనపు కలెక్టర్ గడ్డం నగేశ్, జిల్లా రె వెన్యూ అధికారి జయశ్రీ, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కెఎస్‌బి కుమారి, డిఎస్పిలు నాగేంద్రచారి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక ప్రాధాన్యత



**ప్రజాపక్షం / చొప్పదండి :** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పారదర్శక పాలన అందిస్తున్నామని అన్నారు. అనంతరం ప్యాక్స్ కార్యాలయంలో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నిజనపురం చందు, మున్సిపల్ చైర్‌పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్మన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, మున్సిపల్ కౌన్సిలర్లు గుర్రం సుజీత్ రెడ్డి, ముద్దం రాజేశ్వరి, తిరుపతి గౌడ్, పిట్టల వెంకటేశ్, వడ్లూరి అనూష శ్యామ్ సుందర్, కనుమల్ల రాజశేఖర్, సర్పంచులు కర్రె ప్రేమలత శ్రీనివాస్, చొక్కల్ల తిరుపతి, గన్ను శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేశ్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, నాయకులు మునిగాల చందు, ముద్దసాని రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లక్ష్మ ణ్ కుమార్ సుడిగాలి పర్యటన



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ గురువారం సుడిగాలి పర్యటన నిర్వహించి నూతన వధూవరులను ఆశీర్వదించడంతోపాటు,ఇటీవల మరణించిన కుటుంబాలను ,రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించారు . మండలంలోని లక్ష్మీ పూర్ గ్రామ ఉపసర్పంచ్ సంగం రజిత తిరుపతి దంపతుల కుమార్తె అభినయశ్రీ వివాహము నితిన్ తో ఇటీవల జరగగా నూతన దంపతులను సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ లక్ష్మీ పూర్ గ్రామంలో వారి నివాసానికి వెళ్లి ఆశీర్వదించి నూతన దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం మండలంలోని మల్లన్న పేట గ్రామానికి చెందిన భీమ రెడ్డి,నస్పూర్ రాజన్న ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను మంత్రి లక్ష్మ ణ్ కుమార్ పరామర్శించారు .అదే గ్రామానికి చెందిన గుండా సురేష్ ,భీమ రాజమల్లు మరణించగా సురేష్ అన్న గుండ రాజన్న తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు .ఈ కార్యక్రమంలో ,డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపల్లి గంగన్న,మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా సంతోష్,వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి ,గొల్లపల్లి ఉపసర్పంచ్ బుచ్చిరెడ్డి,మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 234 రకాల మహా నైవేద్యం కార్యక్రమంలో ప్రభుత్వ విప్



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని శివాలయంలో ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ ఆధ్వర్యంలో మహాదేవుడికి మహా నైవేద్యం కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొన్నారు. ఆది దేవుడైన గణేశుడికి భక్తులు 234 రకాల నైవేద్యాలను సమర్పించి భక్తులు తమ భక్తిని చాటుకున్నారు.గురువారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని పాత వాడలో గల శ్రీ శివాలయం లో చైర్మన్ అల్లంకి సత్యనారాయణ ఆధ్వర్యం లో జరిగిన ఈ వేడుకల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ప్రత్యేకంగా తయారు చేసిన వివిధ రకాల ప్రసాదాలను స్వామివారికి నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు ఆలయ అర్చకులు వల్ల కొండ మఠం రమేష్ , మహేష్ లు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఎలాంటి విఘ్నాలు లేకుండా అందరికీ మంచి జరగాలని ఆ గణేష్ ని వేడుకోవడం జరిగిందన్నారు, ఆలయ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ ఆధ్వర్యంలో విజయ రమణారావు కు శాలువాయి కప్పి ఘనంగా సన్మానించారు, ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే విజయరమణారావు వెంట మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, ఆలయ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, ఓదెల దేవస్థానం డైరెక్టర్ సామల యమున హరికృష్ణ, మాజీ ప్రజాప్రతినిధులు పారుపల్లి జ్ఞానేశ్వరి,అల్లంకి శ్రీనివాస్,పల్లాసురేష్ ,పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నియంత్రణకు అనంతారం గ్రామపంచాయతీ కీలక నిర్ణయాలు



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించి గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దే దిశగా అనంతారం గ్రామపంచాయతీ పాలకవర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. జగిత్యాల రూరల్ మండలం అనంతారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామ సర్పంచ్ బత్తిని రవీణ మహేష్ ఆధ్వర్యంలో వేతనంతో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బత్తిని రవీణ మహేష్ మాట్లాడుతూ గ్రామంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిస్థాయిలో తగ్గించేందుకు ప్రజలు, వ్యాపారులు సహకరించాలని వారు కోరారు. శుభకార్యాలు,ఇతర కార్యక్రమాల్లో ప్లాస్టిక్ ప్లేట్ల వినియోగాన్ని తగ్గించేందుకు స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అవసరమైన వారు స్టీల్ సామగ్రిని వినియోగించుకోవడం ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించవచ్చన్నారు.అదేవిధంగా గ్రామంలో ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా పలు నిర్ణయాలు తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. శుభకార్యాలు, కిరాణా దుకాణాల్లో బఫే ప్లేట్లను అమ్మడం, వినియోగించడం నిషేధించినట్లు పేర్కొన్నారు. చికెన్ సెంటర్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించరాదని వారు సూచించారు. బిర్యానీ, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో కూడా ప్లాస్టిక్ కవర్లపై ఆహార పదార్థాలను పెట్టకుండా ప్రత్యామ్నాయాలను వినియోగించాలని తెలిపారు. గ్రామ పరిశుభ్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పంచాయతీ తీసుకున్న నిర్ణయాలను ఎవరైనా ఉల్లంఘిస్తే రూ.5,000 జరిమానా విధించనున్నట్లు సర్పంచ్ స్పష్టం చేశారు. "ప్లాస్టిక్‌ను తగ్గిద్దాం.. అనంతారం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం" అనే నినాదంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం, వీడీసీ సభ్యులు, గ్రామ నాయకులు,గ్రామ యువత,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 విద్రోహ దినమే!

**ప్రజాపక్షం/గోదావరిఖని :** సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమేనని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి కె. రాజన్న అన్నారు. గురువారం గోదావరిఖని ఐఎఫ్‌టియూ కార్యాలయంలో జిల్లా కమిటి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17ను విద్రోహ దినంగా పాటిస్తూ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమరవీరుల త్యాగాలను బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు విలీనం, విమోచనం పేరుతో వక్రీకరిస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ పోరాట స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎ.వెంకన్న, ఈ.నరేష్, చిలుక శంకర్, బి.అశోక్, గుండేటి మల్లేశం, మెరుగు చంద్రయ్య, బతుకుల రాజన్నలు పాల్గొన్నారు.

# కోడిమ్యాలలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం పెంపు

**ప్రజాపక్షం / కోడిమ్యాల:** పట్టణంలోని ఎస్ఎస్12 విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో 100 కెవిఎసామర్థ్యం ఉన్న డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌ను 160 కెవిఎకు పెంచారు. దీంతో విద్యుత్ లోడ్ సమస్యలు తగ్గి,వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందే అవకాశం ఉంది. కార్యక్రమంలో ఎడిఇ మల్యాల మహేందర్, ఎఇ కోడిమ్యాల భాస్కర్, ఎస్ఎల్ఐ రమేష్‌బాబు, ఎల్ఐ కొమురయ్య, ఎల్ఎమ్ శంకరయ్య, జెఎల్ఎమ్ మనోజ్, సిబ్బంది, సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డు సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలో తప్పులుంటే సరిచేసుకోండి

**ప్రజాపక్షం/సుల్తానాబాద్,(ఎలిగేడు):** ఎలిగేడు మండల కేంద్రంలో గురువారం ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, వివరాల్లో తప్పుల సవరణ, చిరునామా మార్పులు, కొత్త ఓటర్ల నమోదు తదితర అంశాలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకునేందుకు ఓటర్ల జాబితాలో తమ వివరాలను పరిశీలించుకోవాలని, ఏవైనా తప్పులు ఉంటే సంబంధిత అధికారుల ద్వారా సవరణలు చేసుకోవాలని సూచించారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలిగేడు గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్,ఎమ్మార్వో యాకయ్య,ఆర్ఐ జయలక్ష్మి, జీపీఓ అనిల్ కుమార్, కార్యదర్శి అంజలి, బీఎల్ఓలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 'సెప్టెంబర్ 17'తెలంగాణ చరిత్ర మరువని రోజు



**ప్రజాపక్షం/రామగిరి :** తెలంగాణ చరిత్రలో మరువని రోజు ఈ సెప్టెంబర్ 17 అని రామగుండం3 జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు.గురువారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జిఎం కార్యాలయం నందు నిర్వహించిన వేడుకల్లో రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాలు, పోరాటాలు మరువలేనివని అన్నారు.సింగరేణీయులుగా మనకు కేటాయించిన విధులను, బాధ్యతలను సక్రమంగా పాటిస్తూ మన తెలంగాణ రాష్ట్ర, దేశ పురోగతికి దోహదపడాలని అన్నారు .కా ర్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సం ఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్వోటుజిఎం య ం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ దూప్ సింగ్,విభాగాధిపతులు బి.సుదర్శనం,ఎస్.రవికుమార్, కె.ఐలయ్య, ఆ .రాజేశ్వరి, ప్రశాంత్ జీవన్, ఇతర విభాగాధిపతులు అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాలు కలిగిన బాలలకు శిక్షణా శిబిరం

## మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో ఈనెల 18న ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్టు మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య తెలిపారు.దివ్యాంగ విద్యార్థుల విద్య నైపుణ్యాభివృద్ధికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.18 ఏళ్ల లోపు ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ దివ్యాంగత్వం ధృవీకరణ పత్రం మరియు దివ్యంగాత్వం స్పష్టంగా కనిపించేలా పాస్పోర్టు సైజు లో ఫోటోలు తీసుకురావాలని సూచించారు.ధ్రువీకరణ పత్రం లేని విద్యార్థులు ప్రభుత్వ వైద్యుడు జారీచేసిన ధృవీకరణ పత్రము లేదా సంబంధిత మండల విద్యాధికారి జారీచేసిన ధృవీకరణను తీసుకురావాలని తెలిపారు. ఆదాయ ధ్రువీకరణ పత్రము, రేషన్ కార్డు, ఆధార్ కార్డు తదితర అవసరమైన పత్రాలతో శిబిరానికి హాజరు కావాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు ఉన్న ప్రతి విద్యార్థికి సమాన విద్య అవకాశాలు, అవసరమైన శిక్షణ నైపుణ్య అభివృద్ధిని అందించడమే ఈ శిబిరం లక్ష్యం అని మండల విద్యాధికారి పేర్కొన్నారు.తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని గుర్తించి తమ పిల్లలను శిబిరానికి తీసుకురావాలని కోరినారు.

# మత్స్య శాఖ నూతన అధ్యక్షుడికి మాజీ ఎమ్మెల్యే సన్మానం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** సుల్తానాబాద్ మండలం రేగడిమద్దికుంట గ్రామానికి చెందిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన శ్రీ బొజ్జ సతీష్, ఇతర పాలకవర్గాన్ని పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి సాలవులతో ఘనంగా సన్మానించారు. గురువారం నూతన అధ్యక్షుడు బొజ్జ సతీష్, సంగం డైరెక్టర్లు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని పెద్దపెల్లి కార్యాలయంలో కలిశారు.వారి వెంట గ్రామ సర్పంచ్ బోయిని లావణ్య శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి ఎర్ర వేణి రాజయ్య,మాజీ పాక్స్ చైర్మన్ మైపాల్ రెడ్డి, ఎర్ర వేణి ఐలయ్య, చిక్కుడు కిరణ్, తొడికొప్పుల స్వరూప శ్రీనివాస్,తంగ్ర భూమయ్య,బండి రమేష్,బుర్ర రమేష్,ఉన్నారు.

# పంటల పరిస్థితిపై శాస్త్రవేత్త, వ్యవసాయ అధికారుల పరిశీలన

**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో పలువురు రైతులకు చెందిన వివిధ పంటలను టి ఆర్ వి కె శాస్త్రవేత్త డా. విజయ్ భాస్కర్‌తో కలిసి మండల వ్యవసాయ అధికారి ఆకు రాజ్‌కుమార్ గురువారం వివిధ పంటలను పరిశీలించారు.వరి సాగులో నీటి వినియోగాన్ని తగ్గించేందుకు పంటను తడపడం,ఎండనివ్వడం అనే పద్ధతిని పాటించాలని , అధిక దిగుబడినిచ్చే రకాలను రైతులు సాగు చేయాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎఇఒలు వినోద్, సాగర్, రైతులు సొల్లు ముత్యాల్‌రెడ్డి,గుజ్జుల రమేష్, బద్దం సత్తిరెడ్డి,పిట్టల వంశీ,పడాల రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టిపిసి థర్మల్ కేంద్రం సందర్శన

**ప్రజాపక్షం/గోదావరిఖని:** జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ గురువారం రామగుండంలోని ఎన్‌టిపిసి థర్మల్ విద్యుత్తు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఎస్‌టి ఉద్యోగులు, ఎస్‌టి ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు, ఎన్‌టిపిసి ఉన్నతాధికారులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సభ్యులు వెంట కమిషన్ డైరక్టర్ డాక్టర్ పి.కళ్యాణ్‌రెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు. వీరికి ఎన్‌టిపిసి ఈడి చందన్‌కుమార్ సమంత, సీనియర్ అధికారులు స్వాగతం పలికారు. ఎన్‌టిపిసి యాజమాన్యం షెడ్యూల్డ్ తెగల ఉద్యోగుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ చర్యలు, రిజర్వేషన్ విధానం అమలు, శిక్షణ, అభివృద్ధి కార్యక్రమాలు, ఫిర్యాదుల పరిష్కార విధానంపై సమగ్రంగా అధికారులు వివరించారు. ప్రధానంగా గిరిజన సమీప కమ్యూనిటిల సామాజిక, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన సిఎస్సాఆర్ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్‌టి ఉద్యోగులు, అసోసియేషన్ ప్రతినిధులతో మాట్లాడి వారి అభిప్రాయాలు, సూచనలు, సమస్యలను సభ్యులు అడిగి తెలుసుకున్నారు. షెడ్యూల్డ్ తెగల రాజ్యాంగ హక్కులను పరిరక్షించడం, వారి సాధికారత, అభివృద్ధి కోసం సంక్షేమ చర్యలను సమర్థవంతంగా అమలు చేయడం వంటి వాటి ప్రాముఖ్యతను ఆయన వివరించారు.

# గర్భిణీలు ,బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి



**ప్రజాపక్షం/గొల్లపల్లి:** గర్భిణీలు ,బాధితులు పౌష్టికాహా రం తీసుకోవాలని స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ వీరల క్ష్మి సూచించారు .జాతీయ పోషణ మాసం సందర్భంగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లక్ష్మీ పూర్ గ్రామంలో ని, అంగన్వాడి కేంద్రం 1లో గర్భిణీలు ,బాలింతలు ,చిన్నారులతో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి గ్రామ స ర్పంచ్ కాసం రాజశేఖర్ ,సిడిపిఓ వీరలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొని చిన్నారులు ,గర్భిణీలు ,బాలింతలకు పౌ ష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు .పౌష్టికాహార పదార్థాలతో ఏర్పాటుచేసిన ప్రదర్శనను నిర్వహించి వివిధ రకాల ఆ హార పదార్థాల్లో లభించే పోషక విలువలను వివరించారు.ఈ సందర్భంగా సిడిపిఓ వీరలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీలు ,బాలింతలు,చిన్నారులు స మతుల్య పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి ,శిశువు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు.అనంతరం సర్పంచ్ కాసం రాజశేఖర్ మా ట్లాడుతూ ప్రతి ఇంట్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని తల్లులకు తెలిపారు.తదుపరి గర్భిణీ స్త్రీలకు సీమంతా లు, చిన్నారులకు అన్నప్రాసన,మూడు సంవత్సరాలు నిం డిన పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. సిడిపిఓ వీరలక్ష్మి ,సర్పంచ్ కాసం రాజశేఖర్ ,ఉప సర్పం చ్ సంగం రజిత తిరుపతి ,సూపర్వైజర్ జానకి ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూర్ణచందర్ , ఉమెన్ ఎంపవర్మెం ట్ కోఆర్డినేటర్ స్వప్న ,అంగన్వాడి టీచర్లు ,ఆశ కార్యకర్త రాధ ,గర్భిణీలు ,తల్లులు,పిల్లలు,గ్రామస్తులు,పాల్గొన్నారు .

# రాఘవపేటలో ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం

**ప్రజాపక్షం /మల్లాపూర్:** కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ జాబితాలో వివరాల నమోదు కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియ కార్యక్రమం గ్రామస్తుల సహకారంతో విజయవంతమైందని గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పూర్తయిన ప్రత్యేక సమగ్ర సవరణ దరఖాస్తు ఫారాలను డిప్యూటీ ఎమ్మార్వో శ్రీనివాస్‌కు అందజేశారు. ఉప సర్పంచ్ నరసయ్య,పంచాయతీ కార్యదర్శి మోహన్ అంగన్వాడీ టీచర్లు పంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామస్తు ఉన్నారు.

# విలేజి రామగుండంలో ఆర్ఓ ప్లాంటు ప్రారంభం

**ప్రజాపక్షం ఎఫెక్ట్**

**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం నగరపాలక 28వ డివిజన్ విలేజి రామగుండంలో ఎన్‌టిపిసి సిఎస్సాఆర్ నిధులతో తాగునీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించి ఏడాది కావస్తున్నా, నేటికి ప్రారంభం కాలేదనే విషయమై 'నిర్మాణం పూర్తి..ప్రారంభం ఎప్పుడు?' అనే శీర్షికన ఈనెల 7న 'ప్రజాపక్షం' ప్రచురించిన కథనానికి రామగుండం నగరపాలక సంస్థ స్పందించింది. ఆర్వో ప్లాంటుకు ఎన్‌టిపిసి సిఎస్సార్ నిధులు మంజూరు చేసి నిర్మించగా, రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల నిర్మాణ పనులు పూర్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్‌రావు ఆర్వో ప్లాంటును ప్రారంభించారు. వేణుగోపాల్‌రావుతోపాటు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ సతిమణి మనాలి ఠాకూర్, నగర మేయర్ మహంకాళి స్వామి, 28వ డివిజన్ కార్పొరేటర్ దారంగుల కుమార్‌లు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

# అసత్య పోస్టులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాపై సోషల్ మీడియాలో అసత్య, అభ్యంతరకర పోస్టులు చేస్తున్న ఫేస్‌బుక్ ఖాతాలపై చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై నవీన్ కుమార్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో బాధ్యతారహితంగా అసత్య ప్రచారం చేసే వారిని గుర్తించి, నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సైని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృణ్మయ పూజ ప్రకృతి పరిరక్షణకు ప్రతీక



**ప్రజాపక్షం/రాయికల్ :** రాయికల్ పట్టణం లోని విశ్వపాలిని సేవా సమితి మార్కం డేయ మందిరం వారి ఆధ్వర్యంలో శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం మృణ్మయ పూజా కార్యక్రమం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా పురోహితులు గణప వరపు మల్లికార్జున శర్మ మాట్లాడుతూ మృ ణ్మయ అంటే మట్టితో చేసినది,పూజ అంటే దైవాన్ని ఆరాధించడం.ఈ సంప్రదాయంలో ముందుగా మట్టితో శివలింగాన్ని తయారు చేసి ఉత్సవాలకు అంకురార్పణ చేస్తారు. అనంతరం అదే మట్టి సంప్రదాయబద్ధంగా అమ్మవారి విగ్రహ రూపాన్ని సంతరించు కుని దేవీ నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం చుడుతుంది.ఉత్సవాలు ముగిసిన అనం తరం నిమజ్జనం ద్వారా మట్టి తిరిగి ప్రకృ తిలో కలుస్తుంది తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం మరియు యువజన సంఘం సభ్యులు విగ్రహ దాతలు బాలే శేఖర్, జయశ్రీ, బాలే నిఖిల్ కుమార్ పాల్గొన్నారు.

## కుటుంబాలకు డిసిసి నాయకుడి పరామర్శ

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అం తర్గాం మండలం ఎల్లంపల్లి గ్రామ సర్పంచి ఆరుముళ్ల మాధవి భర్త మల్లేష్ తల్లి మరణిం చగా డీసీసీ ప్రధాన కార్యదర్శి పూదరి సత్త య్యగౌడ్ పరామర్శించారు. అదేవిధంగా టిటిఎస్ అంతర్గాంకు చెందిన ఘంటశాల నాగరాజు సోదరుడు మరణించగా అతడి ఇంటికి వెళ్లి పరామర్శించినట్లు పూదరి సత్త య్యగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోలి వాడ సర్పంచి కొలిపాక చంద్రారెడ్డి, మాజీ సర్పంచి చింతల ప్రసన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు నేడు సన్మానం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో నేడు నిర్వ హించనున్న ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులకు సన్మాన కార్య క్రమం నిర్వహించనున్నట్లు మండల విద్యా ధికారి హరిప్రసాద్ ఒక ప్రకటనలో తెలి పారు.ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా విద్యా రంగంలో విశేష సేవలు అందించి, ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులను ఈ వేదు కలో ఘనంగా సన్మానించనున్నారు. ఈ కార్యక్రమం శుక్రవారం మధ్యాహ్నం గంట లకు దర్యాపూర్‌లోని మోడల్ పాఠశాలలో నిర్వహించనున్న ఈ వేడుకకు మండలం లోని ప్రధానోపాధ్యాయులు,సర్పంచులు, వి విధ ఉపాధ్యాయ సంఘాల నాయకులం దరూ హాజరై,కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల విద్యాధికారి హరిప్ర సాద్ ఒక ప్రకటనలో కోరారు.

## యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవం

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవ వేడుకలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు, డిసిపి రాంరెడ్డి లతో కలిసి విశ్వకర్మ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రాచీన కాలం నుంచి తమ నైపుణ్యం,శ్రమ, సృజనాత్మకతతో సమాజ అభివృద్ధికి విశ్వకర్మలు అంది స్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలి పారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విశ్వకర్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విరాట్ విశ్వ కర్మను దైవస్వరూపంగా భావిస్తూ భక్తిశ్రద్ధలతో కార్యక్ర మాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రాచీన కాలం నుంచే విశ్వకర్మలు తమ అద్భుతమైన నైపుణ్యంతో కళలు,



వృత్తులు, నిర్మాణ రంగాలకు విశిష్ట సేవలు అందించారని తెలిపారు. వారి నైపుణ్యం, కృషి, సేవలను భావితరాలకు తెలియజేసేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని అన్నారు.విశ్వకర్మ సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ విశ్వ కర్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. విశ్వకర్మల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య,జిల్లా అధికా రులు,కలెక్టరేట్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విశ్వకర్మ కుల సంఘ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## భూ వ్యవహారంలో ఆరోపణలు అబద్ధం




ఒంటరి మహిళనని వేధిస్తే ఊరుకోను

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** గాజుల నాగభూషణం తమపై చేసిన ఆరోపణలు పూర్తిగా అసత్యమని, కేవలం డబ్బుల కోసమే తమపై బురదజల్లుతూ బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతున్నాడని బాధిత రైతు అరపెల్లి శారదతో పాటు మధ్యవర్తులు దయ్యాల శివ, కుక్క కనకరాజు, కుమార్ ఖండించారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో వారు మాట్లాడుతూ... శారదకు చెందిన 10 గుంటల భూమి క్రయవిక్రయాల వ్యవహా రంలో ఎలాంటి మోసం జరగలేదని, ఒప్పందం ప్రకారమే నగదు లావాదేవీలన్నీ పూర్తయ్యాయని స్పష్టం చేశారు. ఈ డీల్‌లో కుమార్ ఏజెంట్‌గా వ్యవహరించారని,రావలసిన కమిషన్‌ను కూడా నాగభూషణానికి ఇచ్చేశామని తెలి పారు. అసలు ఈ వ్యవహారంతో సంబంధం లేని కొలిపాక శ్రీనివాస్‌తో పాటు తమపై ఆరోపణలు చేయడం సరికాదని హితవుపలికారు. ఒంటరి మహిళనైన తనను, తన భూమి వ్యవహారాన్ని మీడియా ముందుకు లాగి పరువు తీస్తున్నా రని శారద ఆవేదన వ్యక్తం చేస్తూ, నాగభూషణం ఇకనైనా పద్ధతి మార్చుకోకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో కుక్క నరేందర్,కుక్క అశోక్,మొహరాజ్ పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించారనేది పచ్చి అబద్ధం

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** అరబెల్లి శారదకు చెందిన ఎకరం భూమి విక్రయ వ్యవహారంలో తాను మధ్యవర్తిగా వ్యవహరించి క్రయవిక్రయాలు పూర్తి చేయించినప్పటికీ, తనకు రావాల్సిన రూ. 5 లక్షల కమీషన్ డబ్బులు ఇవ్వ కుండా రియల్ ఎస్టేట్ వ్యాపారి కొలిపాక శ్రీనివాస్ తీవ్ర ంగా వేధిస్తూ మోసం చేస్తున్నారని పెద్దపల్లి విద్యానగర్‌కు చెందిన గాజుల నాగభూషణం గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తీవ్ర ఆరో పణలు చేశారు.పెద్దపల్లి మండలం పెద్దకల్వల వెంచర్ వి వాదంలో ఇతరులపై అబద్ధపు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పె ట్టాలని శ్రీనివాస్ తనపై తీవ్ర ఒత్తిడి తెచ్చాడని,అయితే అ లాంటి అబద్ధపు కేసుల్లో ఇరుక్కునేందుకు తాను పూర్తిగా ని రాకరించి పక్కకు తప్పుకోవడంతో తీవ్ర ఆగ్రహానికి గురై త న కమీషన్ సొమ్మును ఆపేసి,నీకు రూపాయి కూడా ఇవ్వ ను, ఏ ఎమ్మెల్యే లేదా పోలీస్ అధికారులకు చెప్పుకుంటా వో చెప్పుకో అంటూ తీవ్రంగా బెదిరిస్తున్నాడని ఆవేదన వ్య క్తం చేశారు. ఇటీవల ప్రెస్ మీట్‌లో కొందరు వ్యక్తులు పెద్ద పల్లి సీఐ పై చేసిన కులం పేరుతో దూషించారనే ఆరోపణ లు పూర్తి అబద్ధమని,పోలీస్ స్టేషన్‌లో సీఐ ఎలాంటి అనుచి త వ్యాఖ్యలు చేయలేదని, కేవలం బాధ్యులను మా త్రమే త న చాంబర్ లోపలికి రావాలని కోరారని, అయి నా కానీ సీ ఐ పైన నాతో బలవంతగా అబద్ధపు ఎస్సీ, ఎస్టీ అ ట్రాసిటీ కేసు పెట్టాలని శ్రీనివాస్ తనపై తీవ్ర ఒత్తిడి తెచ్చాడని, ఇం దుకుగాను నేను తాను పూర్తిగా నిరాకరించానని పేర్కొన్నా రు. తాను ఏ రాజకీయ పార్టీ తరఫున గానీ,పోలీస్ అధికా రుల తరఫున గానీ రాకుండా కేవలం కూలి పని చేసుకునే సామాన్యుడిగా తనకు జరిగిన అన్యాయాన్ని వెళ్లగక్కేందుకే వచ్చానని, కమీషన్ డబ్బులు ఇవ్వకపోగా తనను చంపుతా నని శ్రీనివాస్, అతని అనుచరులు బహిరంగం గా బెదిరిస్తు న్నందున తనకు,కుటుంబానికి తీవ్ర ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేస్తూ, పోలీస్ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి న్యాయం చేయాలని వేడుకున్నారు.

## హామీలు వద్దు.. జిఒలు ముద్దు!

**ప్రజాపక్షం/ముత్తారం :** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు,గెజి టెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు,పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులతో ఈనెల 18న నిర్వ హించనున్న సమావేశంలో కేవలం చర్చలు,హామీలకే పరి మితం కాకుండా, ప్రతి డిమాండ్‌పై స్పష్టమైన అమలు చర్యలు,కాలపరిమితితో కూడిన అధికారిక ఉత్తర్వులు ప్రక టించాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రాజేందర్ కుల్ల డిమాండ్ చేశారు.గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈనెల18న ప్రభు త్వంతో జరగనున్న జేఏసీ సమావేశం ఉద్యోగ–ఉపా ధ్యాయ వర్గాలకు ఎంతో ప్రాధాన్యత కలిగినదని పేర్కొ న్నారు.ఈ సందర్భంగా ఉద్యోగ,ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం ముందుంచుతూ తక్షణమే పరిష్క రించాలని కోరారు.ప్రధాన డిమాండ్లు ఇవే.పిఆర్సిపై తక్షణ చర్యలు పీఆర్సీ ప్రక్రియను ప్రభుత్వం వెంటనే ప్రారం భించి, సంబంధిత ప్రక్రియ పూర్తి కావడానికి ఒక స్పష్టమైన కాలపరిమితిని నిర్ణయించాలి.పీఆర్సీ నివేదిక అందిన వెంటనే ప్రభుత్వం త్వరితగతిన నిర్ణయం తీసుకుని, అమలు తేదీతో కూడిన అధికారిక ఉత్తర్వులు జి.ఓ.ఎస్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న 6 డిఎలు **వెంటనే ప్రకటించాలి :** రాష్ట్రంలో ఉద్యోగులు,ఉపా ధ్యాయులకు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 6 డీఏ లను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి.వీటికి సంబంధిం చిన ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు,పాత బకాయిల చెల్లింపునకు స్పష్టమైన టైం షెడ్యూల్‌ను అధికారికంగా ప్ర కటించాలని రాజేందర్ కుల్ల ప్రభుత్వాన్ని గట్టిగా కోరారు.

## ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మది నాన్ని పురస్కరించుకుని ఓడేడు గ్రామంలో బీజేవైఎం రాష్ట్ర నాయ కులు ఎర్రబెల్లి హరీష్ రావు, ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రధాని నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో దేశానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. అనంతరం మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి కార్యకర్తలు,నాయకులు పరస్పరం శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా తెలంగాణ విమోచన దినో త్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ విమోచన పోరాటంలో అమరులైన వీరులను స్మరించుకున్నారు. దేశ సమైక్యత, అఖండత, ప్రజాస్వామ్య విలువలను కాపాడేం దుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సత్య ప్రకాష్,జిల్లా కార్యదర్శి బిరుదు గట్టయ్య,మండల అధ్యక్షుడు మారం శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ మోర్చా మంథని కన్వీనర్ పెయ్యాల కుమార్,యువ మోర్చా నాయకులు బియ్యాని శ్రీనివాస్, మీనుగు చక్రి, సీనియర్ నాయకులు గుజ్జ గోపాల్ రావు, బొద్దు సారయ్య,ఎర్రం సదయ్య,బీజేపీ నాయకులు,బీజేవైఎం కార్యక ర్తలు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య అధికారుల తీరు మారదా?

**ప్రజాపక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పశువైద్య శాలలో అధికారుల నిర్లక్ష్యం పరా కాష్టకు చేరింది. ఇక్కడి వైద్యుల తీరు ఏమాత్రం మారడం లేదని స్థానిక పశువుల యజమానులు,రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రికి రెగ్యులర్ డాక్టర్ ప్రస్తుతం సుదీర్ఘ సెల వులో ఉండగా,ఇంచార్జి పశు వైద్యాధికారి శైలజ, అసిస్టెంట్ వైద్యా ధికారి రేఖ విధులు నిర్వహిస్తున్నారు.అయితే వీరు విధులకు సక్ర మంగా రావడం లేదని మూగజీవాల యజమానులు బహిరం గంగా ఆరోపిస్తున్నారు.వైద్యులు ఎప్పుడో ఒకసారి అలా వచ్చి ఇలా వెళ్ళిపోతుండటంతో ఆసుపత్రిలోని కుర్చీలు నిరంతరం ఖాళీగా దర్శనమిస్తున్నాయి.అధికారుల గైర్హాజరీతో ఆసుపత్రిలో పనిచేసే అటెండరే సర్వస్వమై, పశువుల యజమానులకు మందులు ఇస్తుండటం ఇక్కడి దారుణ పరిస్థితికి అద్దం పడు తోంది. సరైన సమయంలో వైద్యం అందకపోవడంతో తమ మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయని, తద్వారా తాము తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు కన్నీరు మున్నీరుగా వాపోతు న్నారు.ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ముత్తారం పశువైద్య శాల అధికారులపై చర్యలు తీసుకోవాలని, విధులకు సక్రమంగా హాజరయ్యేలా చూడాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాలు ముగింపు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో శ్రీ గాయత్రీ మాత విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వ ర్యంలో నిర్వహించిన విశ్వకర్మ బ్రహ్మోత్సవాలు ఆదివారం నుండి గురువారం వరకు ఐదు రోజులు శ్రీ విశ్వకర్మ పంచాహ్నిక యజ్ఞ మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించినారు.చివరి రోజు సజ్జ సహిత ఆదిత్య స్వరూప విశ్వజ్ఞ బ్రహ్మ పూజ మంటప పూజలు పరిపూర్ణం పూర్ణాహుతి హోమం విశ్వకర్మ పతాక ఆవిష్క రణ మూర్తి విగ్రహ ఉద్వాసన జరిగాయి.అనంతరం తీర్థ ప్రసా దాలు అన్న ప్రసాదం కార్యక్రమాలు నిర్వహించినారు. సాయం త్రం మహిళలు యువతి యువకులు కోలాటాలతో నృత్యాలు చేస్తూ అంగరంగ వైభవంగా స్వామి వారి శోభాయాత్ర నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్య క్షులు బలభక్తుల కిషన్,పట్టణ విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పోలుకల రాజ గణేష్ ,కార్యదర్శి దేవరకొండ కరుణాకర్, కమిటీ సభ్యులు,నీలకంఠం,సజ్జనపు రవి,సందీప్, లక్ష్మ ణాచారి ,భూమయ్య చారి,మండల పరిధిలోని వివిధ గ్రామాలనుండి విశ్వబ్రాహ్మణులు అందరూ పెద్ద ఎత్తున తరలి వచ్చారు.కులమత వర్గ ,వర్ణభేదం లేకుండా అందరూ పాల్గొన్నారు .ఈ కార్యక్రమా లను విశ్వబ్రాహ్మణ పురోహితులు బ్రహ్మశ్రీ పెదలాపురం భాస్కరా చార్యులు,రేవెల్లి తిరుపతాచార్యులు ,కట్ట సత్యనారాయణ ఆచా ర్యులు,కొత్తపల్లి తిరుపతి,ఆచార్యులు ఘనంగా నిర్వహించారు.

## నవ భారత నిర్మాత ప్రధాని నరేంద్ర మోదీ

### స్నేహ సొసైటీలో ప్రధాని పుట్టినరోజు వేడుకలు

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** నవ భారత నిర్మాత, దేశ ప్రగతి దార్శనికులు ప్రధాని నరేంద్ర మోడీ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. గురువారంస్థానిక గంగస్థాన్‌లోని స్నేహ సొసైటీలో ప్రధాని పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 13 సంవత్సరాలు గుజరాత్ ఎంపిగా, 12 ఏళ్ళు ప్రధానిగా నరేంద్ర మోడీ సేవలందిస్తు దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారన్నారు. ప్రపంచంలోనే దేశాన్ని విశ్వ గురువుగా నిలబెడుతున్నారని కొనియాడారు. 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోళ్ల లక్ష్మి నారాయణ, నాయకులు మారావార్ కృష్ణ, బాబీ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## హమారా ప్రసాద్‌ని అరెస్ట్ చేయాలి

**ప్రజాపక్షం/మోర్తాడ్ :** భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఆయన్ను 'కల్పిత నాయకుడుగా' అభివర్ణిస్తూ పుస్తకం రాసిన హమారా ప్రసాద్‌పై రాజ ద్రోహం కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని ముంబాయి తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎంటిజెఏసి) సమన్వయకర్త బట్టు శ్రీధర్ గంగపుత్ర డిమాండ్ చేశారు. అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అంగులి మాల, మామిడి రాజు, గాయకులు స్మార్ట్ అశోక్, అడ్వకేట్ మామిడి రాజేశ్వర్, కాన్సిరాం మాల, మల్లూరి సునీల్, గౌతమ్ మాల, ప్రసాద్ మహారాజ్, మూలనివాసి మాలజీ పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన ఏర్పాట్లపై అధికారుల పరిశీలన

**ప్రజాపక్షం/భీమ్‌గల్:** భీమ్‌గల్ పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమం నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులు గురువారం సంయుక్తంగా పరిశీలించారు. మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, విద్యుత్ ఇరిగేషన్ శాఖలకు చెందిన అధికారులు నిమజ్జనం జరిగే రాగన్నకట్ట, కప్పలవాగు ప్రాంతాలను సందర్శించి అక్కడ చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. రవి, కృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, అశ్వినిబాబు, ఎస్సై తిరుపతితో పాటు అధికారులు పాల్గొన్నారు.

## పిహెచ్‌డి సాధించిన పొట్టపెల్లి వాసి పోతుగంటికు అభినందనలు

**ప్రజా పక్షం/లక్ష్మ ణ చందా :** మండలంలోని పొట్టపల్లి గ్రామానికి చెందిన పోతుగంటి నరేష్ కుమార్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పి హెచ్ డి డాక్టరేట్ పట్టా పొందినందుకుగాను ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శాలువాతో సత్కరించి అభినందించడం జరిగింది.ఈనెల 8వ తేదీన జరిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం ఠాగూర్ ఆడిటోరియంలో ఓయూ చాన్సలర్, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అధ్యక్షతన నిర్వహించిన 85వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత్ బయోటెక్ ఫౌండర్, చైర్మన్ ,పద్మభూషణ్ డాక్టర్ కృష్ణ ఎం. ఎల్లా ,ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కుమార్ చేతుల మీదుగా నరేష్ కుమార్ పొలిటికల్ సైన్స్ విభాగంలో పి హెచ్ డి డాక్టరేట్ పట్టాను అందుకోవడం జరిగింది.

# విమోచన ఉద్యమంలో మోర్తాడ్ గ్రామస్తులు

**ప్రజాపక్షం/మోర్తాడ్ :** నిజాం నవాబ్ కర్కశ పాలనకు సమర గీతం పాడేందుకు దేశ స్వాతంత్ర్యం అగ్ర భాగాన నుంచి పోరాడిన ఇందూరు బిడ్డల తమ పేరును చరిత్ర ఫొటోలలోకి సువర్ణాక్ష రాలతో లిఖించుకున్నారు. తెలంగాణ విమోచన ఉద్యమంలో నిజాంకు వ్యతిరేకంగా పోరాడి జైలు శిక్ష అనుభవించిన వారిలో అత్యధికులు నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల ప్రాంత వాసులే కావటంగమనార్హం. మోర్తాడ్ గ్రామానికి చెందిన సోషలిస్టు లింబగిరి, దూత గగారాం, ఇందులో రజాకార్లకు ఎదరొడ్డి పోరాడారు. ఇందులో భాగంగానే పెద్ద ఎత్తున యువకులను సమీకరించి కర్రసాము నేర్పించారు. ఈ ప్రాంతానికి చెందిన చౌటుప్పల్ హన్మంతరెడ్డి కూడా విమోచన ఉద్యమంఓల చురుగ్గా పాల్గొన్నారు. ఉద్యమానికి ఆర్థిక సాయం చేసి ప్రజల మన్నలు అందుకున్నారు. పాలెం గ్రామానికి చెందిన బద్దం చిన్నారెడ్డి విమోచన ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. 1947 హైదరాబాదలో నిర్వహించిన రాష్ట్ర విమోచన దినోత్సవంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారు. చిన్నారెడ్డి సేవలకు గుర్తింపుగా 1973 లో ప్రభుత్వం తామ్రపాత్రం ఇచ్చిన ఆయనను సన్మానించింది. తెలంగాణ ఉద్యమంలో రజాకార్లతో పోరాడిన వారిలో మోర్తాడ్ మండల కేంద్రానికి చెందిన రాజమల్లారెడ్డి ముస్కు నారాయణరెడ్డి, లోక గోపాల్‌రెడ్డి, ధర్మోరా, శెట్‌పల్లికి చెందిన నాయి బాలయ్య రాజలింగం, బద్ధ లింగారెడ్డి, సాయన్న, చిన్నయ్య, నర్సింలు, తిరుపతి, గంగారాం, రామలు మోర్తాడ్ వాసులే.మోర్తాడ్‌లో రజాకార్లను బూరుజు పై నుంచి ఎదుర్కొన్న ఉద్యమకారులు మోర్తాడ్ జమీందారుకు కొంత సైన్యం ఫిరంగులు గోల్కొండ నవాబు తానీషా పాలనలో ఈయన జమీందారు కింద కొనసాగారు. ఈ బూరుజుపై నుండి రజాకార్లను ఎదుర్కొన్నారు. మోర్తాడ్ జమీందారు కింద 50 కి పైగా గ్రామాలుండేవి. 1957 లో నిజాం కర్కశ పాలనలో ఉంటూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కూలదోయడానికి తొలి భారత స్వతంత్ర పోరాటంలో కీలకపాత్ర పోషించిన జమీందారు కుమార్‌రెడ్డి మోర్తాడ్, వాస్తవ్యులు 1930 లో జన్మించిన రుక్మారెడ్డి ప్రథమ స్వాతంత్ర్య ఉద్యమ నాయకురాలు ఝాన్సీ లక్ష్మీ బాయికి సమకాలికులు 30 ఏళ్ల వయసులో కొలాసరాజు దిలీప్‌సింగ్‌తో కలిసి మహారాష్ట్రలో ఎన్నో పోరాటాలు చేశారు. ఈ క్రమంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా రుక్మారెడ్డితో పాటు పోరాడిన కొలాస రాజు జమీందారుతనం కోల్పోయారు.

# ఇసుక పంపిణీలో పేద, ధనిక వ్యత్యాసమా ?

### బిఆర్ఎస్ కౌన్సిలర్ నీలం రవి

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** ప్రభుత్వ అనుమతితో స్థానిక కప్పల వాగు నుండి చేసే ఇసుక పంపిణీలో పేద, ధనిక అనే తేడా చూపుతున్నారంటూ బీఆర్ఎస్ కౌన్సిలర్ నీలం రవి ఆరోపించారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ ముందుగానే డీడీలు కట్టి ఇసుక కోసం ఎదురుచూస్తున్న పేదలకు ఇసుక అందకపోవటం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార బలమున్న వారికి ప్రాధాన్యతనిస్తూ సాధారణ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ స్థానిక అధికారుల తీరుపై నీలం రవి మండిపడ్డారు. ఇసుక పంపిణీ ప్రక్రియలో పారదర్శకత పాటించి ముందుగా డీడీలు చెల్లించిన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

పేదలకు అన్యాయం జరుగుతున్న విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఈ అంశంపై త్వరలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని నీలం రవి వెల్లడించారు.

## ప్రతీ కుటుంబ అవసరాలను గుర్తించి ప్రణాళిక రూపొందించాలి

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మహిళా సంఘాల్లోని ప్రతి కుటుంబం కనీస అవసరాలనుగుర్తించి మహిళా సంఘాల సమావేశాల్లో చర్చించి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఎంపీడీఓ గంగుల సంతోష్‌కుమార్ సూచించారు. భీమ్‌గల్ ఐకెపి కార్యాలయంలో వివిఎలకు ప్రణాళిక తయారీపై నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. గ్రామస్థాయిలో ప్రతి కుటుంబానికి ఉన్న అవసరాలను గుర్తించి వాటిని ప్రధాన అంశాలుగా వర్గీకరించాలని తెలిపారు. అత్యంత అవసరమైన అంశాలకు ప్రాధాన్యత కల్పించి వాటిని ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అనుసంధానం చేయడమే వీపీఆర్‌పీ ప్రణాళిక తయారీ ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు. వీపీఆర్‌పీలో భాగంగా అక్టోబర్ 2న అన్నిగ్రామాల్లో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో గ్రామసభలు నిర్వహించి ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో ప్రణాళిక రూపొందించాలని కోరారు.

## 2003 ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలి



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** 2003 సంవత్సరంలో నియామకమైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఆధారంగా పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని కోరుతూ 2003 ఉద్యోగ, ఉపాధ్యాయ పాత పెన్షన్ పోరాట సమితి ప్రతినిధులు గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఒకే నోటిఫికేషన్ ద్వారా నియామకమైన 2003 ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఒకే నోటిఫికేషన్ ద్వారా నియామకమైన 2003 ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేసిన విషయాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా రేపు నిర్వహించనున్న జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంఓ కమిటీలకతీతంగా 2003 ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేలా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన వారిలో మాడవేడి వినోద్‌కుమార్, సంతోష్‌కుమార్, వేణుగోపాల్, రాజేష్, విజయ్‌కుమార్, జగన్ పాల్గొన్నారు.

## సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాల సభకు నిజామాబాద్ కామ్రేడ్స్




**ప్రజాపక్షం/నిజామాబాద్ :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాల బహిరంగ సభకు జిల్లా సీపీఐ నాయకులు బయల్దేరినట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ తెలిపారు. గురువారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరుగుతున్న తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట విలీన దినోత్సవాల ముగింపు సభకు వెళ్లటం పెద్ద ఎత్తున హాజరవుతున్నామన్నారు. భూమి కోసం, భుక్తి కోసం ,మాతృభూమి విముక్తి కోసం జరిగిన పోరాటంలో ఎంతోమంది సీపీఐ కార్యకర్తలు ప్రాణత్యాగం చేశారన్నారు. వారి త్యాగ ఫలతమే ఆనాడు తెలంగాణ ప్రాంతాన్ని జరిగిందని ఈ చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించడం కోసం పాఠ్య పుస్తకాలలో చేర్చాలని సిఎం రేవంత్‌రెడ్డిని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రఘురాం, అలీ ఇమ్రాన్, సురేష్, ఫిరోజ్, సుబోద్ రాధకుమార కిషోర వెంకటేష్, సాయి, వంశీ పాల్గొన్నారు.

## హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/మావల:** సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ కోరారు. గురువారం డీఎం సుధారాణికి వినతిపత్రం ఇచ్చారు. పెంచిన రూ.3 హమాలీ రేట్లను అమలు చేయాలని, సకాలంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకు ఈ నెల 18న హైదరాబాద్‌లో కమిషనర్ కార్యాలయం ముట్టడి చేపట్టనున్నట్లు తెలిపారు. ఎస్కే మోసిన్, కార్మికులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

**ప్రజాపక్షం/మావల:** వినాయక నిమజ్జనం కోసం చాందావాగు, పెన్గంగా ప్రాంతాల్లో ఏర్పాట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనుషా సతీష్ పరిశీలించారు. క్రేన్లు, లైటింగ్, బారికేడ్ల ఏర్పాటుకు అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ నిధులతో పారిశుధ్యం, రోడ్ల మరమ్మత్తులు నాలుగైదు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ జగదీశ్‌గౌడ్, హిందూ ఉత్సవ సమితి నాయకులు లచ్చన్న, మహేందర్ పాల్గొన్నారు.

## డిజిటల్ సర్వేలో పంటల నమోదు తప్పనిసరి

**ప్రజాపక్షం/నేరడిగొండ:** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న డిజిటల్ క్రాప్ సర్వేలో రైతులు తప్పనిసరిగా పంటల వివరాలను నమోదు చేయించుకోవాలని తేజపూర్ ఏఈఓ శ్యామ్ కోరారు. గురువారం బుద్దికొండ గ్రామంలో వాలంటీర్ సోన్‌పాల్‌తో కలిసి సర్వే నిర్వహించారు. అధికారులు నేరుగా పంట పొలాలను సందర్శించి సాగు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారని ఆయన చెప్పారు. రైతులు అధికారులకు సహకరించి సర్వే పూర్తి చేయించుకోవాలన్నారు. వ్యవసాయ వాలంటీర్లు, రైతులు పాల్గొన్నారు.

## లంబాడాలపై అసత్యప్రచారాలు మానుకోవాలి

### మహేందర్ జాదవ్

**ప్రజాపక్షం/నేరడిగొండ:** లంబాడాలు వలస వచ్చారంటూ కొందరు పదేపదే అసత్య ప్రచారాలు చేస్తున్నారని, చరిత్రలోని సత్యాలను ఎవరూ మార్చలేరని లైవ్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాత ముత్తాతల కాలం నుంచే ఈ గడ్డపై భూములను సాగు చేసుకుంటున్నట్లు అధికారిక పహాణీలు, భూరికార్డులు ఉన్నాయని తెలిపారు. రాజకీయ స్వార్థం కోసం కొందరు లంబాడాల చరిత్రను వక్రీకరిస్తూ విద్వేషాలు రెచ్చ గొడుతున్నారని మండిపడ్డారు. రాజ్యాంగబద్ధంగా వచ్చిన హక్కులను కాలరాయాలని చూస్తే ఐక్యంగా పోరాడి బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

## హమారా ప్రసాద్‌ను అరెస్టు చేయాలి

**ప్రజాపక్షం/మావల:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, భారత రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్టు చేసి దేశద్రోహం కేసు నమోదు చేయాలని భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నజాడే ప్రజ్ఞకుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగాన్ని, అంబేద్కర్‌ను అవమానించే వారిపై చర్యలు తీసుకునేందుకు రాష్ట్రంలో ప్రత్యేక చట్టం తీసుకురావాలన్నారు. అనంతరం భయ్యాసాహెబ్ యశ్వంత్‌రావు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశంలో బౌద్ధ ధమ్మ ప్రచారానికి యశ్వంత్‌రావు ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో గుల్జన్ బన్సోడే, కాంత్రావు వాగ్మారె, కుమార్ సొంకాంబ్లె, అనితాబాయి కాంబ్లె, సులోచన, ఉజ్వల, మాయావతి పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీవిరాట్ విశ్వకర్మ యజ్ఞం మహోత్సవం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ భుజంగరావు హాజరై భగవాన్ శ్రీ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిప్రజ్వలన చేసి విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖాధికారులు, విశ్వకర్మకులసంఘాల అధికారులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీట్ సాధించిన విద్యార్థినికి సన్మానం

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండల కేంద్రంలోని రామకృష్ణ విద్యాశాల లో చదివిన విద్యార్థిని మెండే. చైతన్య తండ్రి మెండే వెంకటరమణ సంధ్యారాణిల కూతురు ఎంబిబిఎస్ లో అదిలాబాద్ రిమ్స్ లో సీట్ సాధించిన చైతన్యకు గురువారం ప్రిన్సిపల్ గంగయ్య, కరస్పాండెంట్ రమేష్ ,ఉపాధ్యాయులు ,విద్యార్థులు,కలిసి ఘనంగా సన్మానించారు.

## మానవత్వం చాటుకున్న ముధోల్ ఆసుపత్రి సిబ్బంది

**ప్రజాపక్షం/భైంసా :** ఇటీవల ఆసుపత్రిలో వంట చేసే అరుణ ప్రమాదవశాస్తు కుక్కర్ పేలి గాయాలు అవడం జరిగింది వెంటనే సిబ్బంది స్పందించి చికిత్సా అందించి అరుణ యొక్క ఆర్థిక పరిస్థితి బాగాలేక పోవడం వారి యొక్క భర్త కొన్నిరోజుల క్రితం చనిపోవడం జరిగింది.ఇది తెలుసుకున్న సిబ్బంది మరియు కాంట్రాక్టర్ హన్మండ్లు కొంత డబ్బులు పోగు చేసి ఆర్థిక సాయం అందించడం జరిగింది.నవీన్ ,సోమయ్య,హెల్త్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ ,సూపర్వైజర్ శ్రీనివాస్, పేషెంట్ కేర్ రాధిక,సునీత,ఆసుపత్రి జూనియర్ అసిస్టెంట్ దేవేందర్, టిబి సూపర్వైజర్ పాల్గొన్నారు.

## మహ్మద్ షఫీ కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే ముధోల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నారాయణరావు పటేల్ గురువారం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షఫీనివాసానికి వెళ్ళి పరామర్శించారు.ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.పార్టీ నాయకులు ఎల్లవేళలా అండగా ఉంటారని హామీ ఇచ్చారు.మండల కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'జాతీయ పోషణ మాసం వేడుకలు

**ప్రజాపక్షం /పెంబి :** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ పోషణ మాసం (పోషణ్ మాహ్) ఉత్సవాలు పెంబి మండలంలోని శెట్టిపల్లి,రాము గూడ అంగన్వాడీ కేంద్రాల్లోఅత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించడం జరిగింది.మహిళలు, గర్భిణులు, బాలింతలు మరియు ఐదేళ్ల లోపు చిన్న పిల్లల్లో పోషకాహార లోపాన్ని, రక్తహీనత (ఎనీమియా)ను నిర్మూలించడమే ధ్యేయంగా ఈ పోషణ వారోత్సవాలు ఘనంగా జరిగాయి సిడిపిఓ తో పాటు ఎంపీడీవో రాజశేఖర్ ఎమ్మార్వో ధ్రువ లక్ష్మణ్ సూపర్వైజర్ శ్యామల పంచాయతీ సెక్రెటరీ రమేష్ హనుమంతు సర్పంచులు మధ్యవాడు విట్టల్ ,శిడం శశికళ శంకర్ స్కూల్ టీచర్స్ నవీన్ ,రాజకుమార్ అంగన్వాడి టీచర్లు రాణి మరియు గర్భిణులు,బాలింతలు తల్లులు,గ్రామస్తులు ,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భోసిలో భక్తిమయ వాతావరణం

**ప్రజాపక్షం/తానూర్ :** తానూర్ మండలం భోసి గ్రామంలోని ప్రసిద్ధ కర్ర వినాయకుని ఆలయం గురువారం భక్తులతో కిటకిటలాడింది.మహారాష్ట్ర పింపుల్గావ్ కు చెందిన దత్తపీఠ స్వామీజీ తపస్వి బాలయోగి వెంకట స్వామి మహారాజ్ వినాయక స్వామిని దర్శించుకునేందుకు భోసికి విచ్చేశారు.ఆయనకు స్వాగతం పలికారు.స్వామివారిని దర్శించుకున్న అనంతరం స్వామీజీ భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆశీర్వచనం పొందారు.

## ఎస్టి రిజర్వేషన్లు 6శాతం నుండి 10శాతంకి పెంచిన ఘనత బిఆర్ఎస్ ది



**ప్రజా పక్షం /ఖానాపూర్ :** గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివాసీ, గిరిజనులకు 6 శాతం నుండి 10 శాతానికి రిజర్వేషన్లు పెంచి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఖానాపూర్ పట్టణ కేంద్రంలో సంబరాలు నిర్వహించారు.నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. గిరిజనుల అభ్యున్నతికి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు.రాబోయే రోజుల్లో సైతం బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతిని ప్రజలందరూ గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారన్నారు. నాలుగు గ్యారెంటీ కార్డులతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అధికార పార్టీ నాయకులు కేసీఆర్ ను రాజీనామా చేయమని అడగడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షోయబ్, 12 వార్డు కౌన్సిలర్ తొడసం ఇందిరా,మాజీ వైస్ ఎంపీపీ వాలిసింగ్,మాజీ జెడ్పిటిసి చారులత,మాజీ జెడ్పిటిసి రాము నాయక్,వసంత్ బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యూపీఐ చార్జీలను వెంటనే రద్దు చేయాలి

### పిడిఎస్‌యూ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు సింగారి వెంకటేష్ డిమాండ్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** యూపీఐ లావాదేవీలపై ఎలాంటి చార్జీలు విధించినా అది విద్యార్థులు, చిరు వ్యాపారులు, కార్మికులు మరియు సామాన్య ప్రజలపై అదనపు ఆర్థిక భారంగా మారుతుందని, ఆ చార్జీలను వెంటనే రద్దు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యూ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు సింగారి వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో డిజిటల్ చెల్లింపుల వినియోగం నిత్యజీవితంలో భాగంగా మారిందని పేర్కొన్నారు. యూపీఐ సేవలను లాభార్జనకు కాకుండా ప్రజా ప్రయోజనానికి ఉపయోగించాలని, ప్రజలకు సౌకర్యవంతమైన, అందుబాటులో ఉండే ఉచిత డిజిటల్ చెల్లింపు వ్యవస్థను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం యూపీఐ చార్జీల విధానాన్ని ఉపసంహరించుకోకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.పిడిఎస్‌యూ ముఖ్య డిమాండ్లు: యూపీఐ లావాదేవీలపై చార్జీలను పూర్తిగా రద్దు చేయాలి. విద్యార్థులు, సామాన్య ప్రజలపై అదనపు ఆర్థిక భారాన్ని మోపకూడదు. డిజిటల్ చెల్లింపులను ఉచితంగా, సులభంగా అందుబాటులో ఉంచాలి. యూపీఐ చార్జీలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి.ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా నాయకులు పి. రాజ్, కార్తీక్,రాహుల్ ,దితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యాన్ని కోరుకున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** గ్రామ స్వరాజ్యాన్ని కోరుకుని గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత కేసిఆర్ ప్రభుత్వందేనని ఆ పార్టీ నిర్మల్ జిల్లా ఇన్చార్జి రామ్ కిషన్ రెడ్డి అన్నారు. పోడు పట్టాలు అందించి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్రపటానికి గురువారం మండలంలోని మహావీర్ తండా గ్రామపంచాయతీ దుర్గా నగర్ తండాలో పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా రామ్ కిషన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని పల్లెలే పాలించుకోవాలని సంకల్పంతో తాండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దారు. అలాగే కొన్ని దశాబ్దాలుగా పోడు భూముల పట్టాలకు ఎదురుచూసిన గిరిజనులకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ ఓ ద్వారా పట్టాలందించి శాశ్వత హక్కు కల్పించాలని, అలాగే రోడ్లు, విద్యుత్, తాగునీరు మౌలిక సదుపాయాలు కల్పించిన గత బి ఆర్ ఎస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల కన్వీనర్ దేవి శంకర్,నిర్మల్ కన్వీనర్ మహేష్ రెడ్డి, లక్ష్మణ చందా మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు జీవన్ రావు,లక్ష్మీ నారాయణ గౌడ్,పవర్ రాజు,దత్తురాం,ఎదులాపురం ధనుంజయ్,శ్రీధర్, బోసాని భోజన్న,గడ్డల చిన్నయ్య, మోతే వారి లక్ష్మణ్,చంద్రశేఖర్ రెడ్డి, బుర్రి రాజు,ప్రహ్లాద్,గజేందర్,గణేష్,రఘురాం నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం /తానూర్ :** దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను తానూర్ మండల బీజేపీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించాయి.మండలంలోని ప్రసిద్ధ బోరిగాం బాలాజీ గుట్టపై గ్రామ అధ్యక్షుడు పల్లె విఠల్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం బోసి గ్రామంలోని కర్ర వినాయకుని దర్శించుకుని,మండపంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు.మండల బీజేపీ అధ్యక్షుడు లక్ష్మణ్ రెడ్డి,మండల జనరల్ సెక్రటరీ బోయి నర్సింహులు,సింగన్గావ్ మాజీ సర్పంచ్ మారుతి,సుధాకర్, నాయకులు నాగన్న,శివకుమార్,వివిధ గ్రామాల బీజేపీ నాయకులు,కార్యకర్తలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రక్తదానం ప్రాణదానంతో సమానం

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** రక్తదానం మరొకరికి ప్రాణదానంతో సమానమని డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా గురువారం కాగజ్‌నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి రక్తదాతల నుంచి విశేష స్పందన లభించింది. డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ కేక్ కట్ చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన బాధితులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన దాతలకు జీవన్‌ధార స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలను అందజేశారు. కాగజ్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ కొత్తపల్లి అనిత, బిజెపి జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు ఎలగాతి సుచిత్, ఆర్మీ శివ, కౌన్సిలర్ రవి, రంగస్వామి పాల్గొన్నారు.

## బోసి కర్ర వినాయకుడి ఉత్సవాలకు కలెక్టర్‌కు ఆహ్వానం

**ప్రజాపక్షం/తానూర్ :** మండలంలోని బోసి గ్రామంలో 63 ఏళ్ల నుంచి అపూర్వంగా జరుగుతున్న వరసిద్ధి కర్ర వినాయక ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా హాజరుకావాలని గ్రామస్తులు కోరారు.గురువారం కలెక్టరేట్ లో కలెక్టర్ ను కలిసిన బోసి సర్పంచ్ వసుల గంగసాగర్‌నాగనాథ్,గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఉత్తం బాలేరావ్, మహారాజ్ లక్ష్మణ్ అప్ప, ఉప సర్పంచ్ లక్ష్మణ్ తదితరులు శాలువా కప్పి ఆహ్వాన పత్రికను అందజేశారు.కలెక్టర్ సానుకూలంగా స్పందించి తప్పకుండా వచ్చి స్వామివారిని దర్శించుకుంటానని హామీ ఇచ్చారని సర్పంచ్ తెలిపారు.

## పురస్కార గ్రహీతకు అధికారుల సన్మానం

**ప్రజాపక్షం/ముథోల్ :** ముథోల్ మండలం చించాల గ్రామానికి చెందిన కవి ,రచయిత, జర్నలిస్ట్ పీసర శ్రీనివాస్ గౌడ్‌కు ఇటీవల ప్రతిష్టాత్మకమైన అష్టావధావ బంధువు పురస్కారం లభించింది.శ్రీ హంస వాహిని సాహిత్య కళా పీఠం ఆధ్వర్యంలో వాట్సాప్ వేదికగా నిర్వహించిన లఘు అష్టావధావంలో పాల్గొని విశిష్ట ప్రతిభ కనబరిచినందుకు పురస్కారాన్ని అందజేశారు.ఎంపీడీవో లవకుమార్, ఎంపీవో శివకుమార్,సూపరింటెండెంట్ ప్రవీణ్ రెడ్డి, ఏపీవో శిరీషా రెడ్డి,కార్యాలయ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

## తానూర్‌లో పాలకవర్గ భేటీ - సేవా కార్యక్రమం

**ప్రజాపక్షం/తానూర్ :** తానూర్ గ్రామ పంచాయతీలో గురువారం సర్పంచ్ జాదవ్ సుగంధామాధవరావు పాటీల్ ఆధ్వర్యంలో పాలక మండలితో సమీక్షా సమావేశం జరిగింది. గ్రామంలో త్వరలో జరగనున్న వినాయక నిమజ్జన వేడుకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు.ఆయన రక్షణ కోసం గ్రామస్తులందరూ కలిసి స్నేక్ కిట్ ను బహూకరించారు.

## కల్పిత నాయకుడు పుస్తకాన్ని రద్దు చేయాలి

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను అవమానిస్తూ ఆయన జీవితాన్ని వక్రీకరిస్తూ రాస్తున్న కల్పిత నాయకుడు పుస్తకాన్ని రద్దు చేయాలని గురువారం అంబేద్కర్ సంఘం నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన రాకేష్ డిమాండ్ చేశారు.అదే విధంగా పుస్తకాన్ని ప్రచురిస్తున్న హమారా ప్రసాద్ పైన చట్టారీత్య చర్యలు తీసుకోవాలని కోరారు. సాక్షాత్తూ రాజ్యాంగ నిర్మాతను అవమానపరుస్తూ,రాజ్యాంగాన్ని గౌరవించని హమారా ప్రసాద్ దేశద్రోహం కింద కేసు నమోదు చేయాలని ఆయన కోరారు.

## నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా పూజలు

**ప్రజా పక్షం/భైంసా :** నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా పద్మావతి నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో నరేంద్ర మోడీ వంద సంవత్సరాలు చల్లగా బతకాలని ఆ శక్తిని ధైర్యాన్ని ఇవ్వాలని పూజ నిర్వహించడం జరిగింది అమూల్ చింత పండు మహేష్, చర్ల సుభాష్ ,దగ్దే శ్రీకాంత్ , రాహుల్, మాజీ కౌన్సిలర్లు సాహెబ్ రావు ,కాసరోళ్ల ప్రవీణ్ ,అదోల హనుమడ్లు నారాయణ,కల్యాణ్ ,ప్రకాష్, టౌన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రాప్ లోన్ బీమా చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/భైంసా :** మీర్జాపూర్ సహకార సంఘంలో క్రాప్ లోన్ తీసుకుని మృతి చెందిన ముగ్గురు రైతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల బీమా పరిహారం చెక్కులను పంపిణీ చేశారు.పెండపల్లి గ్రామానికి చెందిన ముక్తి సాయిరెడ్డి, కామోలే గ్రామానికి చెందిన ఠాగూర్ రాంసింగ్,మాటేగాం గ్రామానికి చెందిన ధండేకర్ సాయినాథ్ కుటుంబ సభ్యులకు నిర్మల్ డిఇఒ సత్యనారాయణ,సహకార సంఘం చైర్మన్ దేవేందర్ రెడ్డి చేతుల మీదుగా బీమా చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా రైతులకు సహకార సంఘాల ద్వారా అందుతున్న రుణ బీమా ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.సిఇఒ రాజేందర్, డైరెక్టర్లు సాయినాథ్,వెంకట్ రెడ్డి,సిబ్బంది,పాల్గొన్నారు.

## పెంబి ఎంపిఓ అనిల్‌పై ఫిర్యాదు

**ప్రజా పక్షం/పెంబి :** ఆర్టీఐ పై వివరణ కోరగా తనపై అన్ పార్లమెంటరీ బాష మాట్లాడుతూ దురుసుగా ప్రవర్తించిన పెంబి పంచాయతీ రాజ్ మండల అధికారి అనిల్ పై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ సంఘం జిల్లా కార్యదర్శి బొమ్మేన రాకేష్ అన్నారు.గురువారం జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో లిఖిత పూర్వక ఫిర్యాదు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తాను సమర్పించిన ఆర్టీఐ వివరాలు ఫోన్ ద్వారా వివరణ కోరగా సదరు ఎంపిఓ సరైన విధంగా జవాబు చెప్పకుండా ఎక్కడికి వేల్తావో వెళ్ళు అంటు దురుసుగా మాట్లాడినట్టు ఆరోపించించారు. బాధ్యత యుతంగా ప్రజలకు జవాబు దారి తనంగా ఉండాల్సిన అధికారి ఇలా బాధ్యత రహితంగా వ్యవహారించడం పంచాయతీ రాజ్ వ్యవస్థ కే మచ్చ తెచ్చే విధంగా ఉందని అన్నారు. సదరు ఎంపీవో అనిల్ పై విచారణ జరిపి పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందులో జిల్లా ఉపాధ్యక్షులు రసమళ్ళ అశోక్,సంగర్తి రాజన్న,తదితరులు పాల్గొన్నారు.

## త్యాగాల ఫలితమే నేటి స్వేచ్ఛ

### తహసీల్దార్ దేశ్‌పాండే

**ప్రజాపక్షం / కాసిపేట :** తెలంగాణ నేలకు 1948 సెప్టెంబర్ 17న స్వాతంత్ర్యం వచ్చిందని, నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందిన రోజిదని తహసీల్దార్ సునీల్ దేశ్ పాండే, ఎంపిడిఓ సత్యనారాయణ సింగ్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కాసిపేట మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఘనంగా ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ జాతీయ జెండాలను ఎగురవేశారు. ఏఎంసి చైర్మన్ రత్నం సుకుమారి, ఆత్మ చైర్మన్ రవుతు సత్తయ్య, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రత్నం ప్రదీప్, మైదం రమేష్, ఎంపీవో సఫ్దర్ అలీ, లక్ష్మీ నారాయణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓపెన్ డిగ్రీ ప్రవేశాల గడువు పెంపు

### ప్రిన్సిపాల్ శంకర్

**ప్రజాపక్షం / బెల్లంపల్లి టౌన్ :** అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ మొదటి సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తు గడువును ఈనెల 30వ తేదీ వరకు పెంచినట్లు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ ఏకాంబరం తెలిపారు. ఇంటర్మీడియట్ లేదా తత్సమాన అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గురువారం ఒక ప్రకటనలో సూచించారు. సందేహాల నివృత్తికి 9959269975, 9640279766, 9502262490 నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు.

## వరదతో నిలిచిన రాకపోకలు

**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** చిలపెల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో గురువారం రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కురిసిన భారీ వర్షానికి మార్గంలోని కల్వర్టు పొంగిపొర్లి రహదారిపైకి భారీగా నీరు చేరింది. అధికారులు తక్షణమే స్పందించి కల్వర్టు వద్ద వరద నీటి నియంత్రణకు చర్యలు చేపట్టి, రహదారిని సురక్షితంగా మార్చాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## జిఒ 76 పట్టాలను వెంటనే పంపిణీ చేయాలి

**ప్రజాపక్షం / బెల్లంపల్లి టౌన్ :** బెల్లంపల్లి పట్టణంలో జీవో 76 కింద స్థలాల క్రమబద్ధీకరణకు చలానాలు చెల్లించిన పేదలకు వెంటనే పట్టాలు అందించాలని యుసిపిఐ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణి స్థలాల్లో నివసిస్తున్న ప్రజలు అప్పులు చేసి చలానాలు చెల్లించినా మూడేళ్లుగా పట్టాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. పట్టాలు లేక బ్యాంక్ రుణాలు, ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు స్పందించి మిగిలిన పట్టాలను వెంటనే పంపిణీ చేయించాలని, లేనిపక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. పార్టీ పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, నాయకులు రాహుల్, రాజేష్, అరుణ్, వంశీ, రామకృష్ణ, శేఖర్, అజయ్, పద్మ పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానానికి విశ్వకర్మ ప్రతీక

### శాసన మండలి డిప్యూటీ చైర్మన్ ప్రకాష్



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందని ప్రాచీన కాలంలోనే అద్భుత నిర్మాణాలు చేపట్టిన గొప్ప శిల్పి విశ్వకర్మ అని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారి అబ్దుల్ నదీమ్ అధ్యక్షతన నిర్వహించిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ హరిత, జిల్లా ఎస్పి నీతిక పంత్, స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అనిల్ కుమార్, పురపాలక చైర్మన్ ఆకాష్ లతో కలిసి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ గొప్ప మహనీయులను సమాజం నిత్యం స్మరించుకోవాలని సూచించారు. కష్టపడే తత్వానికి, సృజనాత్మకతకు, నైపుణ్యానికి విశ్వకర్మ నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. భారత నిర్మాణ శాస్త్రమైన వాస్తు శాస్త్రాన్ని అందించిన ఆయన, ఆధునిక సాంకేతిక యుగంలోనూ అందరికీ ఆదర్శప్రాయుడని కొనియాడారు. కౌన్సిలర్ వెంకన్న, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు శ్రీమంతుల వేణుగోపాల్, తూమోజు సురేష్ చారి, భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల తీరుపై సర్పంచ్‌ల ఆగ్రహం

**ప్రజాపక్షం / కాసిపేట :** మండలంలో అధికారులు నిర్లక్ష్యం వీడి ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పనిచేయాలని, లేనిపక్షంలో శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని మండల ప్రత్యేక అధికారి నీరటి రాజేశ్వరి హెచ్చరించారు. గురువారం స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో ఆమె అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం అధికారుల తీరుపై ప్రజాప్రతినిధుల నిరసనలతో తీవ్ర ఉద్రిక్తత నడుమ సాగింది. ఎంపీపీ సర్దార్ అలీ ఎజెండా చదివిన అనంతరం అధికారులు నివేదికలు సమర్పిస్తుండగా రెవెన్యూ, విద్యుత్ శాఖల తీరుపై సర్పంచులు మండిపడ్డారు. మండల రెవెన్యూ కార్యాలయంలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల మంజూరులో నెలల తరబడి జాప్యం జరుగుతోందని, సంక్షేమ పథకాలు ప్రజలకు అందకుండా పోతున్నాయని సర్పంచులు కలువల శరత్ కుమార్, భదావత్ నీల, బోడ బలరాం, మడావి వెంకటేష్, సిడం రాందాస్, పేరం మల్లేష్ ఆరోపించారు. విద్యుత్ హెచ్చుతగ్గులతో గృహోపకరణాలు కాలిపోతున్నా ఏఈ పట్టించుకోవడం లేదని నిలదీశారు. ఐసిడిఎస్ కార్యక్రమాల్లో సర్పంచులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సమావేశం ముగియకముందే డిప్యూటీ తహసీల్దార్ అంజయ్య, విద్యుత్ ఏఈ కవిత వెళ్లిపోవడంపై ఆత్మ చైర్మన్ రౌతు సత్తయ్య తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అనంతరం ప్రత్యేక అధికారి మాట్లాడుతూ అధికారులు సర్పంచులను కలుపుకొని అభివృద్ధి పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, ఎంఈవో వెంకటేశ్వర స్వామి, చల్ల ప్రభాకర్,సర్పంచులు, పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో సింగరేణి: జిఎం శ్రీనివాస్

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** ప్రభుత్వ సహకారంతో సింగరేణి సంస్థ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం శ్రీరాంపూర్ ఏరియా జిఎం కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అధికారులు, ఉద్యోగులతో కలిసి జాతీయ గీతం ఆలపించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ప్రభుత్వ తోడ్పాటుతో తాడిచర్ల రెండు, మణుగూరు డీప్ సైడ్ రెండు బొగ్గు బ్లాకులను సంస్థ సాధించిందని చెప్పారు. ఈ బ్లాకుల ద్వారా సంస్థకు ఆదాయం పెరగడంతో పాటు వేలాది మందికి కొత్తగా ఉద్యోగ అవకాశాలు లభించే వీలుందన్నారు. భవిష్యత్తులో కోయగూడెం, సత్తుపల్లి రెండుతో పాటు ఇతర బొగ్గు బ్లాకులను కూడా ప్రభుత్వ సహకారంతో సంస్థ దక్కించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటూ జిఎం కృష్ణ ప్రసాద్, గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ బాజీ సైదా, సీఎంఓఏఐ ప్రతినిధి పద్మ, ఏజిఎం ఫైనాన్స్ శ్రీధర్, డిజిఎం పర్సనల్ ఎస్ అనిల్ కుమార్, డిజిఎం ఐఈడి రాజన్న, డిజిఎం ఫారెస్ట్ హరినారాయణ, ఆర్కే గ్రూప్ ఏజెంట్ శ్రీధర్, సివిల్ హెచ్‌ఓడి రవికుమార్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ హనుమాన్ గౌడ్, డివైపిఎం క్రాంతి, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




## గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి

**ప్రజాపక్షం / పెంచికలపేట్ :** ప్రజాస్వామ్య విలువలు, సంక్షేమం, గ్రామాల అభివృద్ధి పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు. ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పెంచికలపేట్ మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీల్లో జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలు మరింత అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవీందర్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ నస్రుల్లా ఖాన్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ అనిల్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఎల్కపల్లిలో సర్పంచ్ భక్తు రాంచందర్, పోతేపల్లిలో సర్పంచ్ దుర్గం పోషన్న, అగర్‌గూడలో సర్పంచ్ అల్లూరి రాజేశ్వరి, దరోగపల్లిలో సర్పంచ్ బొట్టుపల్లి కృష్ణవేణితో పాటు పలు గ్రామాల్లో సర్పంచ్‌లు జెండాలను ఎగురవేశారు.

## జ్ఞాన భారతం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### అదనపు కలెక్టర్ చంద్రయ్య

**ప్రజాపక్షం / నస్పూర్ :** జిల్లాలో జ్ఞాన భారతం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య పిలుపునిచ్చారు. గురువారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా స్థాయి కోఆర్డినేషన్ కమిటీ, విద్యాశాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. జ్ఞాన భారతం కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పురాతన గ్రంథాలు, తాళపత్ర గ్రంథాలు, అరుదైన మాన్యుస్క్రిప్ట్‌లను గుర్తించి భద్రపరిచే ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రంథాలయాలు, విద్యాసంస్థలు, దేవాలయాలు, మఠాలు, పరిశోధనా సంస్థలతో పాటు వ్యక్తుల వద్ద ఉన్న చారిత్రక ప్రాధాన్యత కలిగిన గ్రంథాలను అధికారులు సమన్వయంతో సేకరించాలని సూచించారు. ప్రజల వద్ద సంస్కృతి, సాంప్రదాయాలు, నాగరికతకు సంబంధించిన శిలా శాసనాలు, పత్రాలు ఉంటే అదనపు కలెక్టర్ లేదా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అందించాలని కోరారు.

## ప్రగతి బాటే అమరులకు అసలైన నివాళి

**ప్రజాపక్షం / మందమర్రి :** త్యాగాలతో సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే అమరులకు నిజమైన సార్థకత అని మందమర్రి ఏరియా జిఎం ఎన్. రాధాకృష్ణ పేర్కొన్నారు. గురువారం మందమర్రి ఏరియా జిఎం కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాల్లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.అధికారులు, నాయకులు సి.హెచ్. అశోక్, సరేంద్ర సత్యనారాయణ, సత్యనారాయణ, రవి, సివి. రమణ, సాయికిరణ్, కృష్ణ ప్రసాద్, రాజేశ్వరి పాల్గొన్నారు.

## అర్హులందరికీ చేయూత పెన్షన్లు

**ప్రజాపక్షం / మందమర్రి :** అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా చేయూత పెన్షన్ అందిస్తామని ఎంపిడిఓ రాజేశ్వర్ తెలిపారు. గురువారం శంకర్‌పల్లి గ్రామంలో కొత్త చేయూత పెన్షన్ దరఖాస్తులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి మాట్లాడారు. పంచాయతీరాజ్ ఏఇ ఇసాక్, సర్పంచ్ వెంకటేష్ పాల్గొన్నారు.

## ఐక్యంగా సమస్యలు సాధించుకోవాలి

**ప్రజాపక్షం / జన్నారం :** విశ్వబ్రాహ్మణులంతా ఐక్యంగా ఉండి తమ సమస్యలను సాధించుకోవాలని ఆ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్ పిలుపునిచ్చారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని వాసవినగర్‌లో భగవాన్ విశ్వకర్మ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాముల వెంకటేష్, జిల్లా కార్యదర్శి రామచంద్రం, మండల కార్యదర్శి బండోజు లక్ష్మీ నరసయ్య, పూజారి నందయ్య, కట్ట వెంకటేష్, మన్మథ చారి, రాగుల చారి, ఉప్పు శ్రీనివాస్, కల్వకోట నారాయణ, ఎస్. వెంకటేశ్ పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకే స్వయం ఉపాధి శిక్షణ

**ప్రజాపక్షం / జన్నారం :** మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థికంగా స్వావలంబన సాధించేలా చేయడమే లక్ష్యంగా హెర్బల్ ధూప్ స్టిక్స్ తయారీ శిక్షణ ఇస్తున్నట్లు ఐకెపి ఏపిఎం లలిత తెలిపారు. ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జన్నారంలో ఏర్పాటు చేసిన ఎంఎస్‌డిపి 158 హెర్బల్ ధూప్ స్టిక్స్ శిక్షణ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవడానికి ఈ నైపుణ్యాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. డిఆర్‌డివి, ఐకెపి అధికారులు, సిబిఐ ప్రతినిధులు, సిసి సునీత, శిక్షకురాలు లక్ష్మి, శిక్షణార్థులు పాల్గొన్నారు.

## సహజ వ్యవసాయ పద్ధతులు అవలంబించాలి

**ప్రజాపక్షం / జైనూర్ :** రైతులు రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి ఆరోగ్యకరమైన సహజ వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని జంగావ్, రాసిమెట్ట వ్యవసాయ విస్తరణ అధికారులు రాజేంద్ర నేత, రాజ్‌కుమార్ సూచించారు.పర్యావరణహిత వ్యవసాయ విధానాలతో భూసారాన్ని కాపాడుకోవడంతో పాటు నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని రైతులకు వివరించారు. జంగావ్, రాసిమెట్ట క్లస్టర్లకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి, సంక్షేమానికే ప్రాధాన్యం

**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సర్పంచ్ ఒడ్డెటి నాగమని సూచించారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు.గ్రామం మరింత ప్రగతి పథంలో పయనించేలా సమష్టిగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యుజెఎఫ్ జిల్లా కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నూతన కమిటీని గురువారం హైదరాబాద్‌లోని గన్‌ఫౌండ్రీ మీడియా ప్లస్ ఆడిటోరియంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎంఏ మజీద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఎకె ఫైసల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌస్ మొహియుద్దీన్ సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా మజీద్ ఇక్బాల్, ప్రధాన కార్యదర్శిగా నసీర్ అహ్మద్ ఖాన్, ఉపాధ్యక్షుడిగా సయ్యద్ షౌకత్ అలీ ఎన్నికయ్యారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణలో ఫెడరేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి పలువురు సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. యూనియన్ ప్రతినిధులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



**ప్రజా పక్షం /దిలావర్ పూర్ :** మండల కేంద్రంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అరుణ రాణి,తహసిల్దార్ కార్యాలయంలో అజీజ్ హమ్మద్ ఖాన్, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచులు జెండా వందనం కార్యక్రమం నిర్వహించారు.అనంతరం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు.ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

**ఖానాపూర్ :** తెలంగాణ విమోచన దినోత్సవం ఖానాపూర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక తెలంగాణ చౌక్ లో పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం జాతీయ గీతాలాపన చేయడం జరిగింది.కౌన్సిలర్లు గుమ్ముల అశోక్,బొప్పరపు సత్యవతి,పట్టణ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

**బోథ్ :** బోథ్ మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వేచ్ఛ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనందరి బాధ్యత. ప్రజల గౌరవం, హక్కులు, సంక్షేమం కాపాడుతూ ప్రజల భాగస్వామ్యంతో,పారదర్శకతతో, సమానత్వంతో ప్రజా పాలన సంకల్పమని అన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జంగాల బోజన్న,షేక్ యూసుఫ్, వార్డు మెంబర్స్ షేక్ షాకీర్, గిరీష్,ex సర్పంచ్ మల్లేష్ అబ్రార్ పన్నాల శేమేందర్ రెడ్డి,కౌసర్,అమీర్ ఆసిఫ్ ఫిరోజ్ ఖాన్,పలువురు సిబ్బంది పాల్గొన్నారూ.

**బోథ్ :** తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురు



వారం నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయిజాతీయజెండాను ఆవిష్కరించారు. సురేందర్ యాదవ్, రమన గౌడ్, తాహెర్, ప్రశాంత్,ప్రవీణ్,రాజు రెడ్డి,సుభాష్,ప్రీతం రెడ్డి,దేవేందర్ రెడ్డి,రఫీ,సుజీల్ తో పాటు మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**జన్నారం :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను ఎవరూ చెరిపివేయలేరని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పైల్ల ఆశయ్య పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శనలో ఆయన మాట్లాడారు. కొండగుర్ల లింగన్న, బుచ్చయ్య, అంబటి లక్ష్మ ణ్, మగ్గిడి జయ, ఒడిపల్లి ప్రమీల, దాసండ్ల రాజన్న, గుడ్ల రాజన్న, ఆత్రం రాజు, ఆత్రం రవి, దుర్గం దుర్గ ప్రసాద్, సోయం కిరణ్, పోతు విజయ, పర్ల కనకయ్య, వి. చంద్రయ్య, కె. యశోద, మూతి రాజేందర్, ప్రకాష్, గడ్డం విజయ్ పాల్గొన్నారు.



**రామడుగు :** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని దేసరాజుపల్లి గ్రామంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. బిజెపి జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, బూత్ అధ్యక్షులు బొల్లం రమేశ్, గాండ్ల సాయికుమార్, వార్డు సభ్యులు జిల్లెల సురేశ్, చింతల తిరుపతి,జాతరగొండ ఐలయ్య, జిట్టా రాజు, ఔదరి సంపత్, ఆవుదుర్తి శ్రీకాంత్, జిట్ట శేఖర్, జిట్ట మహేందర్, తొంటి బీరయ్య, వేల్పుల రాజేశం, కొత్త సత్తయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**గన్నేరువరం :** గన్నేరువరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుగలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునీల్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మహిళ మండల అధ్యక్షురాలు రాజేశ్వరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్ , ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాతంగి అనిల్, గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల శ్రీధర్ రెడ్డి, కూన చంద్రశేఖర్, బుర్ర తిరుపతి గౌడ్, శ్రీకాంత్ గౌడ్, రంగన్నవేణి సతీష్, దేశరాజ అనిల్, కయ్యం సంపత్, పాకాల పరశురాములు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**చొప్పదండి :** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని బిజెపి చొప్పదండి రూరల్ మండల అధ్యక్షుడు మొగిలి మహేశ్ డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బుధవారం ఆర్నకొండ గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా తెలంగాణ ప్రాంతంలో మరో ఏడాది పాటు నిజాం నిరంకుశ పాలనలోనే మగ్గిందన్నారు. రజాకార్ల అరాచకాల నుంచి 1948 సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో ద్వారా తెలంగాణకు విముక్తి కల్పించారని తెలిపారు. సోషల్ మీడియా కన్వీనర్ గుండె వెంకటేశ్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు గుంట రవి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు మడిపల్లి రాజు, సీనియర్ మొగిలిసారయ్య పాల్గొన్నారు.

**ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో



తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు గురువారం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ప్రజాపాలన దినోత్సవ విశిష్టతను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**అంతర్గాం :** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివాడ గ్రామ పంచాయతీ కార్యాలయ అవరణలో సర్పంచి కొలిపాక చంద్రారెడ్డి, ఉప సర్పంచి బొడ్డు ఉమారాణి ఆధ్వర్యంలో జాతీయ జెండాను గురువారం ఆవిష్కరించారు. తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

**సుల్తానాబాద్ :** తెలంగాణ విమోచన దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా సుల్తానాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్యక్షతన మున్సిపాలిటీలోని పూసల రోడ్డు చత్రపతి శివాజీ చౌరస్తా వద్ద భారత మాత చిత్ర పటానికి పూల మాల వేసి జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమములో బిజెపి జిల్లా,మండల,పట్టణ నాయకులు అయిన మాజీ సర్పంచ్ లంక శంకర్, జిల్లా సంపత్, పల్లె తిరుపతి,పట్టణ దళిత మోర్చా అధ్యక్షులు ఇనుగుల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి నార్ల శ్రీనివాస్,పోచంపల్లి ఈశ్వర్ దేశెట్టి సాయికుమార్,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా భగవాన్ విశ్వకర్మ జయంతి



**పజా పక్షం/భైంసా :** సృష్టికర్త భగవాన్ విశ్వకర్మ భగవంతుని జయంతిని గురువారం రోజు భైంసా పట్టణంలోని స్వర్ణకార సంఘ భవనంలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు విశ్వకర్మ భగవానుడు ఈ సృష్టికి మూలకర్త అని పలువురు అభివర్ణించారు.స్వర్ణకార సంఘం అధ్యక్షుడు బెజ్జంకి రవీంద్ర చారి, కార్యదర్శి రంగు శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు విద్యాసాగర్ కోశాధికారి రాజు,భైంసా పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం కార్యదర్శి కోశాధికా రులు డాక్టర్ సాగర్, సిహెచ్ అశోక్ ,రంగు రవి,పండరి,బంతి మురళి,సంఘ సభ్యులు,పాల్గొన్నారు.

**జగిత్యాల టౌన్ :** సృష్టికి మూలకర్త, దేవ శిల్పి అయిన భగవాన్ విశ్వకర్మ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.విశ్వకర్మ జయంతి ప్రాముఖ్యతను పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.భగవాన్ విశ్వకర్మను సృష్టికి మూలకర్తగా, దేవ శిల్పిగా భక్తులు కొలుస్తారని, ప్రతి సంవత్సరం కన్యా సంక్రాంతి సందర్భంగా విశ్వకర్మ జయంతిని జరుపుకుంటారని అధికారులు తెలిపారు. సాంకేతిక రంగం, చేతివృత్తులు, పారిశ్రామిక అభివృద్ధిలో విశ్వకర్మ ప్రాముఖ్యతను గుర్తుచేసుకుంటూ ప్రతి ఒక్కరూ తమ వృత్తి పట్ల అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

**రాయికల్ :** శ్రీ వెంకటేశ్వర విశ్వబ్రాహ్మణ మనుమయ సేవా సంఘం రాయికల్ ఆధ్వర్యంలో శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలను గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో అర్చకులు గట్టుపల్లి రమేష్ కుమార్ ముందుగా ధ్వజారోహణం చేసి,ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.శ్రీ విశ్వకర్మ భగవానుడిని సృష్టికి మూలకర్తగా,శిల్పకళ,వాస్తుకళ,చేతివృత్తులకు ఆద్యుడిగా భావిస్తూ విశ్వబ్రాహ్మణులు ప్రతి సంవత్సరం జయంతి వేడుకలను నిర్వహిస్తారని సంఘ సభ్యులు తెలిపారు.రమేష్ కుమార్,ఇమ్మడి విజయ్ కుమార్,సంకోజి అశోక్, కుంబోజి కిషన్, గొల్లపల్లి వెంకటరమణ,కుంబోజి రవి,కొడిమ్యాల భాస్కర్,మచ్చ నారాయణ,మూటకాడి మోహన్‌జి పాల్గొన్నారు.

**రామడుగు :**మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ పెందోట రాజు ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైస్ చైర్మన్ శ్రీరామోజు కిషన్, సింహాచారి,వడ్లూరి శంకర్, కట్ట శ్రీధర్, మ్యాడారం వీరయ్య, కనపర్తి కుమారస్వామి, కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**కరీంనగర్ టౌన్ :** విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో గురువారం చల్మెడ ఆనందరావు ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, కరీంనగర్‌లో క్యాన్సర్ రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని క్యాన్సర్ విభాగంలో చికిత్స పొందుతున్న రోగులకు



పండ్లను పంపిణీ చేసి వారికి ఆత్మీయత, ధైర్యం, మానవతా సహకారాన్ని అందించారు. సింగమరాజు, మ్యాడం శివకాంత్ పటేల్, బట్టు వినోద్ పటేల్, మెతుకు కృష్ణచైతన్య, ఐత సూరజ్, కోల అన్నారెడ్డి పాల్గొన్నారు.

**సుల్తానాబాద్ :** సమస్త సృష్టికి మూలం విశ్వకర్మ భగవానుడు అని పెద్దపల్లి నియోజకవర్గ పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, పోరోహిత సంఘం జిల్లా అధ్యక్షులు బ్రహ్మశ్రీ చిలుమోజు వీరనారాయణాచార్యులు అన్నారు. విశ్వకర్మ భగవానుడు సకల సృష్టికి మూలకర్తగా, దేవతలకు ఆయుధాలు, వివిధ నగరాలు, నిర్మాణాలను రూపొందించిన దైవ శిల్పిగా విశ్వసించబడుతున్నారని తెలిపారు. విశ్వకర్మ భగవానుడి పంచముఖాల నుంచి పంచబ్రహ్మలు, పంచ ఋషులు ఉద్భవించారని, వారి సంతతివారే విశ్వబ్రాహ్మణులుగా పంచ వృత్తులను కొనసాగిస్తున్నారని వివరించారు. కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి ప్రభుత్వం మరింత చేయూతనిచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని విశ్వకర్మ భగవానుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కుల పెద్దలు,నాయకులు వీరాచార్యులు, పూసాల ఆంజనేయులు, దాసోహం వెంకటేశ్వర్లు, జూపాక కుమారస్వామి, శ్రీమంతుల సదానందం,శ్రీమంతుల సంపత్, వెల్దిగోపాల్, చిలుమోజు చంద్రసేనాచారి, పూసాల సత్యనారాయణ,వెంకటాచారి,పూసాల రమేష్, సంతోష్,దాసోహం గోపికృష్ణ , వెంకటచారి, అనిల్, అబ్బోజి రాజనందం, శ్రీనివాస్,రవీంద్రచారి,వెంకటస్వామి,శ్రీధర్,రాజ్‌కుమార్,లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**గోదావరిఖని :** ఎన్‌టిపిసి రామగుండం, తెలంగాణ విద్యుత్తు ప్రాజెక్టుల్లో శ్రీవిశ్వకర్మ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో పూజలు, అర్చనలు, హోమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు. అందరికి సుఖ సంపదలు, భద్రత, ఉత్తమ పనుల కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం భక్తులకు మహా ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.

**ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంతో పాటు అడవి శ్రీరాంపూర్ గ్రామంలో గురువారం విశ్వకర్మ జయంతి వేడుకలను ముత్తారం విశ్వబ్రాహ్మణ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణులు విశ్వకర్మ జెండాను ఆవిష్కరించి, విశ్వకర్మ భగవానుడిని స్మరించుకుంటూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

